

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## ఏసీబీకి వలలో అధికారులు

- కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ దాడులు
- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మరో ఇద్దరు అధికారులు
- ఇనాం భూముల ఓఆర్‌సి కోసం రైతు నుంచి 40 వేలు డిమాండ్
- బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఏసీబీ బృందం
- ఆర్ఐ డిప్యూటీ సర్వేయర్ పై కేసులు నమోదు



**కొత్తకోట రూరల్ మేజర్‌న్యూస్:** కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామానికి చెందిన ఓ రైతు ఇనాం భూముల ఓఆర్‌సి కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేస్తున్నాడు. ఆర్డీవో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని కొత్తకోట తాసిల్దారుకు పంపారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసిల్దార్ ఇనాం భూములకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆర్ఐ వాసు, డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డికి బాధ్యత అప్పగించారు. ఈ మేరకు ఇరువురు సదురు రైతు నుండి 40 వేలు ఇస్తే నివేదిక అనుకూలంగా ఇస్తామని చెప్పారు. అన్ని డబ్బులు నేను ఇవ్వలేను సార్ అని పదేపదే వేడుకున్నాడు అయినప్పటికీ అధికారులు వినలేదు దీనితో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. బాధితుడు ఫిర్యాదుతో రంగంలో దిగిన ఏసీబీ అధికారులు లంచం ఎమ్మార్వై వాసు డిప్యూటీ సర్వే నవీన్ రెడ్డి డిమాండ్ చేసినట్లు ఆధారాలు సేకరించి మహబూబ్నగర్ ఏసీబీ డి.ఎస్.పి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం లింగస్వామి జిలాని కిషన్‌నాయక్ తాసిల్దార్ కార్యాలయంలో సోదాలునిర్వహించి ఇరువురి అధికారులను అదుపులోకి తీసుకున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని అవినీతి అధికా రులను శుక్రవారం కోర్టులో ప్రవేశ పెట్టినట్లు డిఎస్పీ బాలకృష్ణ మీడియాకు తెలియజేశారు.




### యూరియా పంపిణీలో

## అక్రమాలు చేస్తే సహించేది లేదు

- వ్యవసాయ అధికారులే యూరియా టోకెన్లు రాయాలి
- టోకెన్ ఇచ్చిన ప్రతి రైతుకూ యూరియా ఇవ్వాలి
- దీనికి భిన్నంగా జరుగుతుంటే నా దృష్టికి తేవాలి
- పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలి
- నవాబుపేట ఘటనపై డీఏఓతో విచారణ
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల రూరల్, మేజర్ న్యూస్:** యూరియా పంపిణీలో డీలర్లు, అధికారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. రైతులకు వ్యవసాయ అధికారులే టోకెన్లు ఇచ్చి వాటి ప్రకారంగానే యూరియాను పంపిణీ చేయాలని, దీనికి భిన్నంగా ఎక్కడైనా జరుగుతుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నవాబుపేటలో యూరియా పంపిణీలో కోరమాండల్ డీలర్ చేసిన అవకతవకలపై విచారణ చేసిచర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి (డీఏఓ)ను కోరామని వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలం ఖరీఫ్ సీజన్ మొత్తానికి ఇచ్చిన యూరియా కంటే అధికంగా యూరియాను ఇప్పటికే రైతులకు అందించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాది ఖరీఫ్ లో సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయగా ప్రస్తుతం ఇప్పటికే 9600 టన్నులకు పైగా యూరియాను రైతులకు అందించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో యూరియా రాకపోవడం, గత ఖరీఫ్ సీజన్ కంటే ఎక్కువ విస్తీర్ణంలో ప్రస్తుతం పంటలు సాగు చేయడంతో యూరియాకు ఎక్కువ డిమాండ్ ఏర్పడిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేసిన నేపథ్యంలో తాను అధికారులతో మాట్లాడి ఎక్కువ పరిమాణంలో యూరియా జడ్చర్ల నియోజకవర్గానికి కేటాయించేలా చూస్తున్నానని వివరించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పీఏసీఎస్, ఆగ్రోస్, హాకా, గ్రోమోర్, కోరమాండల్ సెంటర్లలతో పాటుగా ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు యూరియా పంపిణీ జరుగుతోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కేంద్రాలు అన్నింటిలోనూ వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఇఓలు) స్వయంగా కూర్చొని రైతులకు టోకెన్లు జారీ చేయాలని కోరామని, అదేవిధంగా ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా పని చేస్తున్న 44 మంది ఏఇఓలు టోకెన్లు జారీ చేసి యూరియాను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కారణంగా టోకెన్ లభించిన ప్రతి రైతుకూ యూరియా దొరుకుతోం దన్నారు. అయితే నవాబుపేటలోని కోరమాండల్ డీలర్‌కు మంగళ వారం 460 బస్తాల యూరియాను కేటాయించి, దానికి సంబంధించి 460 మంది రైతులకు టోకెన్లు జారీ చేయగా, కోరమాండల్ లో పని చేసే మధు శేఖర్ అనే వ్యక్తి టోకెన్లు లేకుండానే సుమారు 200 మందికి యూరియాను ఇచ్చాడని, దీంతో అక్కడ టోకెన్లు తీసుకున్న రైతులు అందరికీ యూరియా దొరక్క వారు ఆందోళన చేసారని తెలిపారు. అలాగే యూరియా తీసుకోని రైతులకు కూడా వారు

మిగతా 2లో

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై చర్చకు సిద్ధం

### - పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం - వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పై అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలనీ అవసరమైతే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి ప్రభుత్వమని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కేటీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో బహిరంగ చర్చకు రావాలని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి సవాలు విసిరారు. గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నేటికీ 12 విడతలలో దాదాపు రూ.60,62,79,058 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తో పాటు ఎల్. ఓ.సి లను 10,073 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం లో కేవలం పేపర్ల పై పనులు చూపించేరే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ.253 కోట్లు రుణ మాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం రూ.50కోట్లు, రూ.60 కోట్ల నిధులతో సిసిరోడ్లు, డ్రైన్లు నిర్మించుకుంటున్నామని వివరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన, స్థానిక ఎన్నికలలో మళ్ళీ ప్రజలముందుకు వస్తున్నా బీ ఆర్ ఎస్ ను నమ్మవద్దని, వారిని గెలిపిస్తే కాళ్లకు అడ్డుకర్రలు పెడతారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి

మిగతా 2లో

## డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మిద్దాం

### - ఎస్పీ, ఎమ్మెల్యే పిలుపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేటి యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ గా పనిచేయాలని, నారాయణపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు పిలుపు నిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం విద్యార్థి సేన ఆర్గనైజే షన్ ఆధ్వర్యంలో విద్యార్థు లతో విద్యార్థి మహా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవు తుందని, ఈ అలవాటు వ్యక్తి

మిగతా 2లో

## అక్రమాలు చేస్తే సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

యూరియా తీసుకున్నట్లుగా మెసేజ్ లు వచ్చాయనే విషయం కూడా తన దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం కోరమాండల్ సెంటర్ లో ఎరువుల అమ్మకాలను వ్యవసాయ అధికారులు నెల రోజులపాటు నిషేధించారన్నారు. అయితే ఈ సంఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా తాను డీఏఓను కోరానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పూర్తి పారదర్శ కంగా యూరియా పంపిణీ జరగాలని అధికారులను కోరారు. దీనికి భిన్నంగా ఎక్కడైనా జరుగుతుంటే ఆ విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. యూరియా పంపిణీలో అధికార యంత్రాంగం తీసుకున్న చర్యల కారణంగా ఎక్కడ కూడా యూరియా అధిక ధరలకు అమ్ముకోవడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం లాంటి సంఘటనలు జరిగినట్లు ఎక్కడా తన దృష్టికి రాలేదని తెలిపారు. అయినప్పటికీ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. యూరియా పంపిణీలో నిబంధనలకు భిన్నంగా అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై చర్చకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర పాలన,22 నెలల కాంగ్రెస్ పాలన పై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పటిన గ్రూప్ వన్ నియామకాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేసేలా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీలత,,మాజీ జిల్లా అధ్యక్షులు పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, మాజీ కార్యదర్శి తిరుపతయ్య, ఎండి రహీం, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లా గణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్ పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

గత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తా న్ని దెబ్బతీస్తుందని అన్నారు. యువత భవిష్యత్తు కోసం అందరం కలిసికట్టుగా పోరా డాలని పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుం దన్నారు. తల్లి దండ్రుల తమ పిల్లల ప్రవర్త నను గమనిస్తూ వారిలో అవ గాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ఎవరైనా డ్రగ్స్ బారి న పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమా చారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తు లపై చట్ట ప్రకారం కట్టిన చర్య లు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ గంజాయి వంటి వాటికి దూరంగా ఉండి నారాయణ పేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు. ఎమ్మెల్యే పర్నిక రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై కఠినంగా పనిచేస్తుందని, చట్టపరమైన చర్యలతో పాటు ప్రజల్లో చైతన్యం కలిగించ డమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఇలాంటి విద్యార్థి ర్యాలీలు సమాజంలో మార్పు తీసుకొస్తాయని పేర్కొన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మాద కద్రవ్యాలకు దూరంగా ఉండా లని, ఇది కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు మీ కుటుంబా న్ని మీ కలలను కూడా నాశ నం చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండి డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు అందరు పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ అవగాహన కోసం విద్యార్థు లు డ్రగ్స్ మానుకోవడం పై రూపొందించిన పోస్టర్లు ప్లకార్డులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిఐ శివ శంకర్, ఎక్సైజ్ సీఐ అనంత య్య,ఎస్ఐ రాముడు, ఎక్సైజ్ ఎస్ఐలు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థి సేన అర్గనైజేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత : ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని గుండూర్ గ్రామానికి చెందిన శ్యామ్ సుందర్ గౌడ్ కు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును గురువారం కల్వకుర్తి పట్టణంలో బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, ఎజాస్, భూపతిరెడ్డి, సురేందర్ రెడ్డి, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా డి. మధుసూదన్ నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రెవెన్యూఅదనపు కలెక్టర్‌గా డి.మధుసూదన్ నాయక్ కలెక్టర్ కార్యాలయం లో గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ రోడ్ హై స్కూల్( వన్ టౌన్) మ సందర్శించారు. విద్యార్థులు ఏ విధంగా ఎక్కువ మార్కులు సాదించాలి మెలకువలను విద్యార్థుల కు చెప్పడం జరిగింది. భూత్పూర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ అర్బన్ మండలాలు తిరిగి ఓటర్ జాబితా సవరణ 2025 పరిశీలన చేయడం జరిగింది. కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖలు తిరిగి భవనం ఎక్కడైతే లీకేజి లు,మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని రహదారులు, భవనాలు శాఖ ఏఈ ని ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్స్ తో 1.రెవెన్యూ సదస్సులు మరియు భూ భారతి దరఖాస్తులను, ఓటర్ జాబితా 2025 లో ఓటర్ గా నమోదు,మార్పులు చేర్పులు దరఖాస్తులు పరిష్కరించాలని తహసీల్దార్స్ ని ఆదేశించారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం



**గండీడ్ మేజర్ న్యూస్:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా పిల్లలు ఎదుగుతారని జిల్లా శిశు సంక్షేమ అధికారిని జరీనా బేగం, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.గురువారం అశిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కెర ఉప్పు వాడకం తగ్గించాలని, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ స్కూల్ కార్యక్రమాలతో పాటు మంచి పౌష్టికాహారం అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక, మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ జనార్ధన్, అంగన్వాడి సూపర్వైజర్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దళిత జర్నలిస్టులు చలో హైదరాబాద్

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** హైదరాబాద్ రవీంద్ర భారతి లో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే 10వ రాష్ట్ర దళిత జర్నలిస్టుల ఫోరం మహాసభలకు దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులందరు ప్రతి ఒక్కరు వచ్చి ఈ సభలను విజయవంతం చేయాలనీ రాష్ట్ర దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కాశా పోగు జాన్ ప్రకటనలో తెలిపారు

## రైతుకు 40 వేల నష్ట పరిహారం చెల్లింపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణానికి చెందిన రైతుకు పెంటప్ప విద్యుత్ శాఖ మంజూరు చేసిన 40 వేల నష్ట పరిహారం చెక్కును గురువారం విద్యుత్ శాఖా డిఈ శ్రీకాంత్ అందజేశారు. రైతు పెంటప్పకు చెందిన కోడెదూడ విద్యుత్ షాక్‌తో 2024 సంవత్సరంలో మరణిం చింది.దాంతో విద్యుత్ శాఖ పెంటప్పకు తక్షణ సహాయం క్రింద 40వేల రూపాయల చెక్కును భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ఇప్పించారు.ఈ కార్యక్రమంలో బికేఎస్ నాయకులు వెంకొబా, అనంతరెడ్డి, సూర్యకాంథ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి ఎం. హృదయ రాజు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజు ఆకస్మిక సందర్శించారు. కళాశాల పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని సిలబస్ పూర్తి చేసి చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి కృష్ణ, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్, నీలవేణి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశానికి అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు హాజరయ్యారు, అధ్యక్షురాలుగా శోభవతి, ప్రధాన కార్యదర్శిగా పద్మ, ఉపాధ్యక్షురాలుగా అనసూయ, డి,లక్ష్మీ, ఏం,శివలీల, సహాయ కార్యదర్శులుగా జానకి, రాములమ్మ, కోశాధికారిగా జయమ్మ, కమిటీసభ్యులుగా అలివేల, రమణమ్, బేబీ, సుధేష్ణ, అలివేల, రఫియా బేగం, పుష్పలీల, మహాలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, అలివేల జయమ్మ, జ్యోతి, రాములమ్మ, రమణమ్మ, పుష్పలీల, షోభావతి, అనసూయ ఉన్నారు.

## ఉప్పునుంతలలో మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. గేమ్స్ సెలెక్షన్ ప్రారంభం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అన్నిప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. గేమ్స్ సెలెక్షన్ గురువారం ఉదయం జడ్.పి.హెచ్.ఎస్. ఉప్పునుంతల పాఠశాల ఆవరణలో నిర్వహించారు. క్రీడాకారులు ఒక్కోక్రీడాంశంలో ముగ్గురు చొప్పున పాల్గొనగా, కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి. చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల %రాజు%లు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## వెల్టూర్ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల తనిఖీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** వెల్టూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. ఆంజనేయులు, సీఆర్‌పీ శ్రీనుకలిసి వెల్టూరు కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించారు. పి.ఎస్. ఎరట్వాన్‌పల్లి, పి.ఎస్. లతిపూర్, యు.పి.ఎస్. గువ్వలోనిపల్లి, పి.ఎస్. పెనిమెల్ల పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన నాణ్యతను, ఉపాధ్యాయుల పనితీరునుసమీక్షించారు. విద్యార్థుల చదువులో మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సూచనలు ఉపాధ్యాయులకు ఇచ్చారు. విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పాఠశాల వాతావరణం మరింత ఆకర్షణీయంగా, విద్యార్థులకనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు అవకతవకలు జరిగాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని అదేవిధంగా కోడేరు మండలంలో కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని ఇట్టి విషయంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన పర్యటిస్తామన్నారు. సిపిఐ మండల కార్యదర్శి తప్పెట కిరణ్ అధ్యక్షత వహించగా జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, టి మల్లయ్య, యూసుఫ్, మండల సీనియర్ నాయకులు గలెన్న, సలేశ్వరం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్‌ను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం కల్వకుర్తి అంగన్వాడి ఉద్యోగుల విస్తృత సమావేశం అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అధ్యక్షతన కల్వకుర్తి సమావేశ మందిరంలో నిర్వహించారు, ఈ సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల జీతం అమలు చేయాలని డిమాండ్ చేశారు, మినీ టీచర్స్ 11 నెలల ఏరియర్స్ ఇవ్వాలన్నారు, మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో 8 సవరించాలన్నారు. అదేవిధంగా ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు, విద్యా బోధన బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు ఇవ్వాలన్నారు. ఓకేఆన్లైన్ యాప్ ఉండాలని, 5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఇవ్వాలన్నారు, అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాదును జయప్రదం చేయాలని కోరారు, నిర్మల, అలివేల జయమ్మ, జ్యోతి, రాములమ్మ, రమణమ్మ, పుష్పలీల, షోభావతి, అనసూయ ఉన్నారు.

## జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు - ఆలయ ఈవో దీప్తి



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ ఐదో శక్తిపీఠం శ్రీ జోగులాంబ ఆలయంలో ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో దీప్తి గురువారం తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆమె అన్నారు. ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ అలంకరణలో అమ్మవారి దర్బారు సేవ, కళ్యాణోత్సవం, చండీ హెూమం, తుంగభద్ర నదిహారతి, తెప్పోత్సవం ఉంటాయని ఆమె తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వరం

- ఉచిత కంటి పొర చికిత్స శిబిరం
- సి.ఎల్.ఆర్. విద్యా సంస్థ కరెస్పాండంట్ ఉంద్యాల రాజామహేందర్ రెడ్డి
- ఈ నెల 21 నుండి ఉచిత కంటి శిబిరం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం ఉచిత కంటి పొర చికిత్స శిబిరం అని సి.ఎల్.ఆర్. విద్యాసంస్థ కరెస్పాండంట్ ఉంద్యాల రాజామహేందర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చీమర్ల రమేష్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యా సంస్థలో ఈనెల 21 నుండి 27 వరకు శంకర నేత్రాలయ (మేసు) హైదరాబాద్ కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడి ఉన్నా, తన పుట్టి పెరిగిన ప్రాంతాన్ని మరువకుండా, ప్రజల ఆరోగ్యాభివృద్ధి కోసం ముందుకొచ్చిన చీమర్ల జగదీశ్వర్ రెడ్డి,హేమలతల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎల్ఆర్ విద్యాసంస్థలో కంటి పొరపరీక్షలు 21-09-2025 నుండి 27-09-2025 వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉచితంగా మందులు, కంటి అద్దాలు అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు 24-09-2025 నుండి 28-09-2025 వరకు నిర్వహించి రోగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా వాహన సదుపాయం కూడా కల్పించనున్నట్లు వారు తెలిపారు. కంటి శుక్లం (పొర) సమస్య ఉన్న రోగులకు మాత్రమే శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయబడునని తెలిపారు. ఈఅవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యా సంస్థ కరస్పాండెంట్ వి. రాజమహేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ఎస్ సందీప్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడి సాధ్యం

### - జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శశిభూషణ్




**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడి సాధ్యమవుతుందని జయశంకర్ వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ శశిభూషణ్ అన్నారు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన లాల్ కోట, పల్లమర్రి ఫరీద్ పూర్, నెల్లికొండి, సీతారాంపేట గ్రామాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు నాణ్యమైన వరి, కంది, పచ్చజొన్న రకాల విత్తనాలు అందించిన నేపథ్యంలో వాటి విత్తనోత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన విత్తనంతో పెట్టుబడి ఖర్చు సైతం తక్కువ అవుతుందన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడమే తెలంగాణ ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సంయుక్త లక్ష్యం అన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో హర్షవర్ధన్ రెడ్డికు ఎలక్షన్ బాధ్యతలు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జూబ్లీహిల్స్‌లో జరగబోతున్న ఉపఎన్నికలకు సంబంధించి ఆ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ కోఆర్డినేట్ చేసే బాధ్యతను టీపిఆర్‌టీయు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి గురువారం బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అనేక రకాలుగా పదోన్నతులు కల్పించి, అందరికీ బదిలీలు జరిపించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించడమే కాదు నెలనెలా ఒకటో తేదీని వేతనాలు కూడా అందిస్తున్న ప్రస్తుత తరుణంలో రేపటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వారందరినీ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా కోఆర్డినేట్ చేసుకొనుటకు సమన్వయం చేస్తూ వారందరి చేత పార్టీ అభ్యర్థికి గెలుపు దిశగా నడిపించడానికి ఉద్యమ నాయకుడు, ఉపాధ్యాయుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న వ్యక్తి ఎప్పుడు ఏ ఉద్యోగికి ఏ ఉపాధ్యాయుడికి ఏ పేన్షనర్ కి సమస్య ఉన్న అక్కడ తన ప్రత్యక్షమై పోరాడే వ్యక్తిగా టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్ష వర్ధన్ రెడ్డిని గుర్తించారని ఉపాధ్యాయ సంఘం గురువారం హర్షం వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథం పెరుమల్లు హర్ష వర్ధన్ రెడ్డి తో సమావేశమై అందరినీ కోఆర్డినేట్ చేస్తూ ఒక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 22వ తేదీన ఆమీటింగ్‌ఏర్పాటు చేయుటకు నిర్వహించడం నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోఇంచార్జ్ విశ్వనాథ పెరుమాల్లులకు ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను నూరు శాతం పరిపూర్ణంగా నిర్వర్తిస్తానని అన్నారు.

## పెద్దకొత్తపల్లిలో ఉధృతంగా కొనసాగుతున్న పంటల నమోదు : ఏఈఓ ముజీబ్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని పెద్దకొత్తపల్లి క్లస్టర్ పరిధిలోగల జొన్నలగూడ గ్రామంలో పంటల నమోదు కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతోంది. గురువారం జొన్నలగూడ గ్రామానికి వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి ముజీబ్ వెళ్లి, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. అనంతరం రైతుల పంటలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ ముజీబ్ మాట్లాడుతూ పంటల నమోదు ప్రతి రైతు తప్పనిసరిగా చేయాలి. నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వ పథకాలన్నీ సులభంగా రైతులకు చేరతాయి. మద్దతు ధర, పంటబీమా, రుణ మాఫీ, రాయితీ పథకాలు అన్నీ నమోదు చేసిన పంటల ఆధారంగానే లభిస్తాయి. ఒక రైతు కూడా ఈ అవకాశాన్ని కోల్పోకూడదు అని అన్నారు. అతను రైతులకు పంటల నమోదు ప్రక్రియను వివరించి, అధికారులు క్షేత్రస్థాయిలోనే పరిశీలించి నమోదు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఏదైనా పంట నష్ట పరిహారం లేదా సహాయం కావాలన్నా నమోదు చేసిన వివరాల ఆధారంగానే అందుతుందని ముజీబ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ తమ పంటలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి క్రీడాకారులకు అండగా ఉంటా
## - ఎన్‌వి ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినిలకు గురువారం ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క వేణుగోపాల్ యాదవ్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. వాలిబాల్ ,రింగ్ బాలు, షటిల్ బ్యాట్లు, చెస్, షాట్ పుట్, స్కిప్పింగ్, తదితర క్రీడా సామాగ్రి నీ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన ఎన్‌వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ ని పాఠశాల ప్రిన్సిపల్ హెల్ది శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిద్దె నాగేష్, ఆది శరత్, మిద్దె రామకృష్ణ, గుట్ట కృష్ణ, బాలరాజు యాదవ్, నరసింహ, బుగ్గ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాతో ఉద్యోగ భరోసా



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ (అటానమస్) కళాశాలలో టియస్‌కెసి వారి ఆధ్వర్యంలో గురువారం సమర్థనం దివ్యాంగుల సంస్థవారి సహకారంతో మెగాజాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాలో భాగంగా స్టార్ టెక్, యాక్సిస్ బ్యాంక్, ఫాక్స్ కాన్, అపోలో, మెడ్ ప్లస్, షాపర్స్ స్టాప్, పివిఆర్ సినిమాస్, వెస్ట్ సైడ్, ధూర్జటి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంపవర్ సొల్యూషన్స్, స్కిల్ వేర్ హౌసెస్, ఎక్సెల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రణవ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, మల్టీ డైమెన్షనల్ ప్రైవేట్ లిమిటెడ్, తదితర కంపెనీలు పాల్గొన్నాయి. జాబ్ మేళాలో 204 మంది అభ్యర్థులు పాల్గొనగా 88 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,సమర్థనం దివ్యాంగుల సంస్థ ద్వారా నిర్వహించినటువంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఎంపికైన అభ్యర్థులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహన్, డాక్టర్ పద్మా అనురాధ, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ జై శ్రీదేవి, టిఎస్‌కెసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు, టిఎస్‌కెసి మెంటర్ పి.స్వరూప, సమర్థనం దివ్యాంగుల సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## రూరల్ పీఎస్ కు ఎల్.ఈ.డీ టీవీని అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట రూరల్ పోలీసు స్టేషనులో సీసీ కెమెరాల పరిశీలన నిమిత్తం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండే షన్ సభ్యులు గురువారం పోలీసు స్టేషనులో సబ్ ఇన్ స్పెక్టర్ రాముడుకు ఎల్.ఈ.డీటీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యు లు గడ్డం తిప్పన్న మాట్లాడు తూ నారాయణపేట రూరల్ పీఎస్ లో సీసీ కెమెరాల పరి శీలన నిమిత్తం టీవీ అవసరం ఉందని ఎస్ఐ రాములు, సిబ్బంది గతంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారని అందుకు స్పందించిన రాజ్ కుమార్ రెడ్డి గతంలో ఒక ఎల్.ఈ.డీ టీవీ,నేడు మరో ఎల్.ఈ.డీ టీవీని అందజే సినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం చేసేం దుకు తమ ఫౌండేషన్ ఎల్లవే ళలా ముందుంటుందని పేర్కొ న్నారు. ఎల్.ఈ.డీ టీవీని అందజేసినందుకు చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యు లకు పోలీసు అధికారులు ధన్యవాదాలు తెలిపారు. టీవీ ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు హన్మంతు ముది రాజ్, కృష్ణ యాదవ్, ఎం.సం తోష్, అశోక్, వై.సంతోష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో బడుగు బలహీన వర్గాల ప్రజాప్రతినిధులను అవమాన పరచిన అధికారులు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత



**గద్వాల్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల బహుజన బిడ్డలను అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రం భిన్నంగా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో అధికారుల తీరు నడుస్తుందని సరిత అన్నారు. బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ఓట్లతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే బహుజన బిసి ప్రజాప్రతినిధులను జిల్లా అధికారుల ఎదురుగానే కులం పేరుతో దూషించి మాట్లాడటం పట్ల క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి లకు రాజ్యాధికారం అందించాలనే సంకల్పంతో బిసి రిజర్వేషన్ అమలు చేయడానికై ఏఐసిసి అగ్రనేత,పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో ఈ ప్రాంత బడుగు నేతల ఎదుగుదలను ఓర్వలేని ఎమ్మెల్యే జిల్లా అధికారులను ఆదేశించి అవమాన పరిచారని అన్నారు. అధికారికంగా ఏర్పాటు చేసిన వేదికగా ఆహ్వానించి అవమాన పరచడం ఏమిటని అధికారులను అడుగుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ లకు సమాధానం అధికారులు చెప్పాలని ప్రశ్నిస్తే అక్కడే ఉన్న ఎమ్మెల్యే మధ్యలో బిసి నేతలను నోటికి వచ్చినట్లు దుర్భాశలాడి అక్కడి నుంచి నెట్టి వేయడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు.

## పెండింగ్‌లో ఉన్న రైతుల భూ భారతి ధరఖాస్తులు పరిష్కరించాలి

### ఆర్ఐ రమణకు వినతి పత్రం అందించిన సీపీఐఎంఎల్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూభారతి దరఖాస్తుల పరిష్కారం కొరకై సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐకెయుకెఎస్) అధ్వర్యంలో దామరగిద్ద మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ రమణకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ, ఏ ఐ యు కె ఎస్ మండల అధ్యక్షులు తాయప్ప మాట్లాడుతూ వివిధ గ్రామాల రైతులు భూమి సమస్యలు పరిష్కరించాలని మండల కార్యాలయం చుట్టూ, అధికారుల వెంట నిత్యం ప్రదక్షిణలు చేస్తున్నా వారి సమస్యలు మాత్రం పరిష్కారం చెయ్యడం లేదన్నారు. భూ భారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సులో అనేక దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. అందుకని రైతాంగా సమస్యలు, భూభారతి పేరుతో జరిగిన రెవెన్యూ సదస్సులో మీ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం కోరకు కృషి చేయాలని తెలియజేశారు. లేనియడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున అందోళలు చేస్తామని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు మధు, మహేష్, రాజు నరసింహ, ఉసేనప్ప,బుగ్గప్ప, శ్యామమ్మ,తిప్పన్న, బాలప్ప,రాజు, కనకప్ప పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని పిడంపల్లి, లింగారెడ్డిపల్లి, మలిరెడ్డిపల్లి , కందెనపల్లి ,గ్రామాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ. కె . లక్ష్మీపతి గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. సమాజంలోని బలహీన వర్గాల వారికి హక్కులు, గిరిజన హక్కులు , బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వయోవృద్ధుల చట్టం, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం జరగకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగరాదని , కోర్ట్ కి పోలీస్ స్టేషన్ కి తిరిగి డబ్బులు పోగొట్టుకోరాదని తెలిపారు . వరకట్న వేదింపులు,వరకట్న నిషేధ చట్టం మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా




సంస్థ చట్టాలపై న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ శివానంద్ , విద్య సాగర్ , జగదీశ్ , బాలరాజు పారాలీగల్ వాలంటీర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితానుంచి అనర్హుల ఓట్లు తొలగింపు

### - తహసీల్దార్ అద్దంకి సునిత



**చారకొండ, మేజర్‌న్యూస్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటరు జాబితా నుండి అనర్హులైన వారి పేర్లను తొలగించడం జరుగుతుందని తహసీల్దార్ అద్దంకి సునీత అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యాలయ సిబ్బంది ఓటరు జాబితాను పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సునీత మాట్లాడుతూ అచ్చంపేట- కల్వకుర్తి నియోజకవర్గాల్లోని చారకొండ మండలంలో 2002 నుంచి 2025 వరకు ఓటరు జాబితాలో పేర్లు తప్పు ఒప్పులు, మరణించిన వారి పేర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి పేర్లు, పేరు ఒకరిది, ఫోటో ఒకరిది ఉన్న వారిని గుర్తించి ఓటర్ జాబితానుంచి తొలగించడం జరుగుతుందని అన్నారు. బీఎల్వోలు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందితో ఓటరు జాబితాను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. బీఎల్వోలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తనిఖీ నిర్వహించిన తరువాత తహసీల్దార్‌కి నివేదిక ఇచ్చిన తరువాత ఓటరు జాబితాను పరిశీలించి ఎంపిక చేదం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరరెడ్డి, ఎంఆర భరత్కుమార్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, జూనియర్ అసిస్టెంట్ తరుణ్, గ్రామ పంచాయతీ ఆఫీసర్లు (జీపీవో) రాజు, ఆంజనేయులు, వందనమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

### - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల అనుమతులు నిధుల మంజూరుకై గురువారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిశారు. అచ్చంపేటలో పెండింగ్ పనులకు నిధుల మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు, ఇందిరమ్మ ఇండ్లును అదనంగా 1000 ఇండ్లు కేటాయించాలని కోరారు. ఉల్పర్ నుంచి కల్వకుర్తి వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లివినతిపత్రం అందజేశారు, అందుకు సీఎంరేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించిసంబంధిత శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు.

## జిల్లా పరిషత్ పాఠశాలకు నీటి ట్యాంకు వితరణ




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** వాసవిక్లబ్ వాసవి వనితక్లబ్ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటిపర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారంతాడూరు మండలంబలాన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1000 లీటర్‌ల నీళ్ళట్యాంకును బహుకరించారు కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు శేఖర్ గౌడ్ ఉపాధ్యాయులు పాలమూరి శ్రీను, ప్రకాష్, విష్ణుమూర్తి, వజ్రలింగం, గోవింద్‌రెడ్డి, మరియు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ పాఠశాల విద్యార్థులు వాసవి క్లబ్ అధ్యక్షులు అర్థం సాయికృష్ణ మరియు వాసవిక్లబ్ వనిత అధ్యక్షురాలు అర్థం లలిత కోశాధికారి నాగచంద్రికలు పాల్గొన్నారు

## వ్యాధి నిర్ధారణ పరీక్ష శిభిరం విజయ వంతం



**పాలమూరు మేజర్‌న్యూస్:** అక్షర ఇనిస్టిట్యూట్ అఫ్‌మెడికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచితవ్యాధి నిర్ధారణ శిబిరం విజయవంతం అయిందని పారామెడికల్ కళాశాల కరెస్పాండెంట్ సునయ్య పర్వీన్ అన్నారు. వ్యాధినిర్ధారణ పరీక్షక్యాంప్‌కు విశేష స్పందన వచ్చిందన్నారు. శ్రీఅక్షర హెల్త్‌అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు అక్షర ఇనిస్టి ట్యూట్ అఫ్ మెడికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సంయుక్తంగానిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 152 మందికి వైద్యపరీక్షలు నిర్వహించామని సలహాలు, సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీస్ట్ రవికుమార్, సొసైటీ సెక్రటరీ అజారుద్దీన్, ట్రెజరర్ రిజ్వానా శ్రీ హర్ష హాస్పిటల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మురళి, డాక్టర్ షైనీ అక్షర పారామెడికల్ కాలేజ్ సిబ్బంది ఇర్ఫాన్, ఆదిల్ జాహేద్,శ్రీజ పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో బిడ్డకు జన్మనిచ్చిన ఓ మాతృ మూర్తి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మొగల్ మడ్క గ్రామానికి చెందిన అంజమ్మకు పురిటి నొప్పులు రావడంతో 108 కి ఫోన్ చేయగా అప్పటికే పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆమె అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటీ తాజుద్దీన్, పైలట్ రవికుమార్ సకాలంలో తగిన చర్యలు తీసుకోవడంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

### భూములను కోల్పోతే జీవనోపాధిని కోల్పోతాం

# ఆర్ఆర్ఆర్ వద్దు వ్యవసాయమే ముద్దు...!

- బాలానగర్ తాహసిల్దార్ కార్యాలయం ముందు బాధిత రైతుల ధర్నా
- రీజినల్ రింగ్ రోడ్డు పై ప్రకటించిన అలాట్మెంట్ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి
- చిన్నరేవల్లి గ్రామ బాధితుడు రైతు రవి జాదవ్
- అధికారికంగా ఆర్ఆర్ఆర్ పై మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు
- తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి





**బాలానగర్ మేజర్‌న్యూస్:** భూములను కోల్పోతే జీవనోపాధిని కోల్పోతామని ఆర్ఆర్ఆర్ వద్దు వ్యవసాయమే ముద్దునీ రీజినల్ రింగ్ రోడ్ వల్ల చిన్న కారు సన్న కారు రైతులే ఎక్కువ నష్టపోతున్నారని చిన్నరేవల్లి గ్రామ బాధిత రైతు రవి జాదవ్ మరియు ఇతర రైతులు వాపోయారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన రీజినల్ రింగ్ రోడ్డు అలాట్మెంట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని బాలానగర్ మండలంలోని చిన్న రేవల్లి, పెద్ద రేవల్లి, అప్పాజీపల్లి, బోడజానం పేట్, గౌతపూర్, పెద్దయ్య పల్లి, గుండేడు, నేరళ్లపల్లి, ఉడిత్యాల, తదితర గ్రామాల అన్నదాతలు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సన్న, చిన్న కారు రైతులమైన తమ భూములను రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే లాక్కుంటుందని, ? ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న తమపై ప్రభుత్వం కక్షగట్టి ! మరి అలాట్మెంట్ను తమ భూములమీదుగా తీసుకెళ్తుందని ? ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న అలాట్మెంట్ కాకుండా ఉద్దేశపూర్వకంగా వెంచర్ నిర్వాహకులు, పెద్ద రైతుల భూములను టచ్ చేయకుండా సాగు భూమికి పనికి వచ్చే పంటలను తమ భూములనే టార్గెట్ చేశారని మండిపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డు నూతన అలాట్మెంట్ విధానం ఏమాత్రం సమంజసంగా లేదని, వెంటనే దీన్ని ఉపసంహరించుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఇదే విషయంపై గతంలో జిల్లా కలెక్టర్‌కు, హెచ్ఎండిఏ అధికారులతో, పాటు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కి కూడా లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రెక్కడితే కానీ డొక్కాడని పేద రైతన్నల పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి తమ భూములు పోకుండా కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రేవెల్లి గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్ గౌడ్ , రవి జాదవ్, జిటి సంతోష్,, దండు కృష్ణయ్య , వనమోని గూడెం గ్రామానికి చెందిన రైతు శ్యాంసుందర్ రెడ్డి, గుండెడు గ్రామపంచాయతీకి చెందిన శ్రీను నాయక్ , పాండు నాయక్, గౌతపూర్ గ్రామ రైతు పి. శేఖర్ రెడ్డి తదితర రైతులు మహిళ రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత వనరుగా వెదురు



**కోస్గి మేజర్ న్యూస్:** పర్యావరణహిత ఆర్థిక వనరుగా వెదురు వనాలు ఎంతోగానో ఉపయోగపడతాయని జాతీయ హరిత దళ సమన్వయకర్త వార్ల మల్లేశం సూచించారు. గురువారం ప్రపంచ వెదురు వనాల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పర్యావరణంలో వెదురు వనాల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశం వెదురు వనాల విస్తీర్ణంలో 2 వ స్థానంలో ఉందన్నారు. నీటి వసతి, ఎరువులు, పురుగు మందుల అవసరం లేకుండా వెదురు సులభంగా పెరుగుతుందని, చేతివృత్తులు, ఔషధాలు ఫర్నిచర్ తయారీలో ఉపయోగపడుతూ ఎంతోమందికి ఉపాధి అందిస్తుందన్నారు. కృతిమ దారాలకు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బ్రష్ లు, పాత్రలు, ప్లేట్లు, స్టేషనరీ, దుస్తులు, సంగీత వాయిద్య పరికరాలు, వంటి పర్యావరణహిత వస్తువుల తయారీలో పర్యావరణ జీవన విధానానికి వెదురు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆకులు పశుగ్రాసంగా, రాలిన ఆకులు ఎరువుగా మారి నేల ఆరోగ్యాన్ని పెంచుతుందని, వెదురు చెట్లు అడవుల క్షీణతను అడ్డుకుంటుందని, అన్నారు. కాలుష్యం తగ్గించేందుకు విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలలో వెదురు దుంగలు వాడతారని, అనేక అసాధారణ లక్షణాలున్న వె దురును బీడు భూముల్లో, పొలం గట్ల వెంబడి విస్తారంగా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులు సమీపవెదురు వనాలనుసందర్శించి ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల బహిరంగ వేలం ద్వారా రూ 2.కోట్ల 2లక్షల 75 వేల ఆదాయం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన, పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు దీపావళి అమావాస్య నుంచి ప్రారంభం కానున్నాయి .ఈ బ్రహ్మోత్సవాలలో వివిధవ్యాపారాలు నిర్వహించుకునేందుకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగవేలంలను నిర్వహించారు. గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ జిల్లా కార్యాలయంలో వాయిదా పడ్డ టెంకాయల విక్రయము, పూజ సామాగ్రి టెండర్లను నిర్వహించారు .టెంకాయలు విక్రయం టెండర్ ద్వారా రూ.56 లక్షల 25 వేలు, పూజా సామాగ్రి టెండర్ ద్వారా రూ.16 లక్షలు 50 వేలు రావడం జరిగింది.2024 -25 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన టెండర్ల ద్వారా కోటి 74 లక్షల 26 వేలు ఆదాయం రాగా 2025 -26 బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన టెండర్ల ద్వారా రూ .2 కోట్ల, 2లక్షల 75 వేలు ఆదాయము రావడం జరిగిందని దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి లు తెలిపారు.గత సంవత్సరం టెండర్ల ఆదాయం కన్నా రూ.28 లక్షల 49 వేలు టెండర్ల ద్వారా అధిక ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయించిన నాణ్యత, ధరల మేరకే వ్యాపారాలు కొనసాగించాలని, ఎవరైనా వ్యాపారులు అధిక ధరలకు విక్రయాలు కొనసాగిస్తే వారి యొక్క టెండర్ ను రద్దు చేస్తామని వారు హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025

## గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో ఎంపీ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో గ్రామపంచాయతీ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షులు శంకర్, ఉరుకొండ మండల అధ్యక్షులు పరశురాములు, చారగొండ మండల అధ్యక్షులు గెలువయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలస్వామి పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి ఐదు నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల అప్పులు చేసి తినాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు, అదేవిధంగా పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, ఇన్సూరెన్స్ ,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమ్మ, హుస్సేన్, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, ఆంజనేయులు, కృష్ణయ్య ,జంగయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం



**కోడేరు, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికుల గత మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోడేరు మండలంలో గ్రామపంచాయతీ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు .అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి రవితేజకి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం మాట్లాడు తూ రెండు సంవత్సరాల నుంచి సబ్బులు నూనెలు డ్రెస్సులు బ్లౌజులు శానిటైజ్ ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని వారు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు సాయిబాబు, రాజమౌళి, కృష్ణయ్య, మహేష్, లక్ష్మయ్య, లక్ష్మణ్ ఎల్లమ్మ, బాలకృష్ణ చంద్రమ్మ నీరజ బాలమ్మ లక్ష్మి. గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో తాగునీటి నివారణకు చర్యలు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రామ్ గౌడ్



**చారకొండ, మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో తాగునీటి నివారణకు చర్యలు తీసుకొంటున్నట్లు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్ అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహాకారంతో కేజీబీవీ పాఠశాలలో నూతన బోరు డ్రిల్లింగ్ పనులను వారు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉండడంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వం శ్రీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంతో నూతనంగా బోరు వేయించడం జరిగిందని అన్నారు. దీంతో పాఠశాల విద్యార్థులకు తాగునీటి సవ ఉస్య తీరిందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్వో మంజుల, కాంగ్రెస్పార్టీ మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ఎస్ఈయూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, నాయకులు గుండె శివగౌడ్, కందికంటి శ్రీనయ్యగౌడ్, గుండె రామకృష్ణగౌడ్, సాయికృష్ణగౌడ్, సుంకరి రామకృష్ణగౌడ్, పాఠశాల టీచర తదితరులు పాల్గొన్నారు.

## జీవో 1437 ను ఉపసంహరించుకోవాలి

### -ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్:** మైనార్టీ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్,టిజిటి,పిజిటి, అధ్యాపకుల వేతనాలు తగ్గిస్తూ ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవో 1437 ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్వేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉత్తర్వు వల్ల రాష్ట్ర మైనార్టీ గురుకులాల సిబ్బంది ,కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ప్రధాన కార్యదర్శి షేక్ ఫారుక్ హుస్సేన్, డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖాద్రిలు ఒక ప్రకటనలో కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యం

### - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** మత్తు కాదు%ా% భవిష్యత్తుకే ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తున్న డ్రగ్స్ ప్రభావం, "100, 112 కి సమాచారం ఇవ్వండి,రహస్యంగా ఉంచుతాం, "యువతే దేశ భవిష్యత్తు,మత్తు పదార్థాలకు 'నో' చెప్పండి, డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యం, విద్యార్థులు మత్తుకు కాదు, భవిష్యత్తుకే ప్రాధాన్యతా ఇవ్వాలని, కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, యువతకు పిలుపునిచ్చారు. నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల విద్యార్థులతో జరిగిన ఈ సమావేశంలో అధికారులు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజికప్రభావాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వాడకం చదువుపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, వ్యసనానికి లోనైన వారు నేరాలకు పాల్పడే అవకాశం పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఒకప్పుడు డ్రగ్స్ ప్రభావం ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఉండేది, అయితే ఇప్పుడు అది గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడం ఆందోళన కలిగించే అంశమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు కూడా దీనివల్ల దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు సాగాలని, నా జీవిత ఉన్నతి, నా కుటుంబ బాధ్యత ం ఇవే నాకు ముఖ్యమని, డ్రగ్స్ కి నా జీవితంలో స్థానం లేదు అనే సంకల్పంతో ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాను నిర్మించడంలో విద్యార్థులే సైనికుల్లా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ డ్రగ్స్ రవాణా, వాడకం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. 100 లేదా 112 నంబర్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని, ఇచ్చే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు సమాజాన్ని మార్చగల శక్తి కలవారని, డ్రగ్స్ అనే అనర్థాన్ని తిప్పికొట్టడంలో వారు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు, ఆరోగ్యంగా, సుస్థిర ఆలోచనలతో ఎదగాలి. డ్రగ్స్ అనే అగ్ని నుంచి మీరే మిమ్మల్ని రక్షించుకోవాలి. పోలీసులు మీతో ఉన్నారు, ధైర్యంగా ముందుకు రండి అని స్పష్టం చేశారు. అనంతరం డ్రగ్స్ రహిత అవగాహన గొడవ పత్రికను ఆవిష్కరించారు, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన డ్రగ్స్ రహితపై చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు, సీనియర్ లెక్చరర్లు అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ అంజయ్య, కళాశాల యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వనిత, నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి. -రెవిన్యూ అదనపు కలెక్టర్ శీను




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ .శీను అధికారులను ఆదేశించారు గురువారం కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధరకింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025-26లో జిల్లా సగటు దిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం, అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు. రాష్ట్ర సగటు కంటే 10శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారుఅనంతరం సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ ఆర్ డి ఓ మొగులప్ప, డిపీఎం సుధాకర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టియస్ సీపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారిగా సనాతన బాలస్వామి

**- సిపియస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్**

**లింగాల,మేజర్ న్యూస్:** పాత పెన్షన్ సాధనే అంతిమ లక్ష్యంగా పాత పెన్షన్ సాధనోద్యమంలో దశాబ్ద కాలంగా కృషి చేస్తున్న లింగాల గిరిజన బాలుర వసతి గృహం వార్డెన్ సనాతన బాలస్వామి గురువారం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టిజి సిపియస్ ఇయు) రాష్ట్ర కోశాధికారిగా నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లా సిపిఎస్ ఉద్యోగుల అధ్యక్షులుగా నియమితులైన తాను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సిపిఎస్ ఉద్యోగులఅధ్యక్షులుగా పనిచేస్తూ ఉద్యోగుల హక్కుల కోసం వివిధ రూపాలలో ఉద్యమిస్తూనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు లింగమొల్ల దర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ ద్వారా రాష్ట్ర కోశాధికారిగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపియస్)ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీ.పీ.ఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ సీపీఎస్ ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం ఉరితాడు బిగించిందని వాపోయారు.



అప్పటినుండి వివిధ రూపాలలో నిరసన తెలిపిన ప్రభుత్వం స్పందించడం లేని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నట్లు గుర్తుచేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాత పెన్షన్ అమలు చేస్తారా లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసిందని కానీ అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతా మంటూ పిఎస్ఆర్డీఏతో ఒప్పందం చేసుకుందని పేర్లోన్నారు. మేనిఫెస్టో పేర్కొన్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీపిఎస్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభన్, సాయి, జాఫర్, నరెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక
## ఎంఈఓ శంకర్ నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో 69వ ఎస్ జి ఎఫ్ కల్వకుర్తి మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, అండర్ 14, అండర్ 17 విభాగాలలో ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియన్స్ పాఠశాలలో చదివే బాల బాలికలకు ఉదయం 8 గంటలకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శంకర్ నాయక్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## నేడు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ
## మండల కార్యదర్శి వెన్నపల్లి రవీందర్




**తెలకపల్లి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్లో శుక్రవారం సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సుధాకర్ రెడ్డి అభిమానులు కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని సుధాకర్ రెడ్డి సంస్థల సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు సిపిఐ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు హాజరవుతారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎస్పి.



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు పట్టణంలోని సిఐ కార్యాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని నేరాలకు సంబంధించి సూచనలు ఇచ్చారు, రికార్డులను పరిశీలించారు. కార్యాలయం తనిఖీలో అచ్చంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగరాజు, ఎస్.ఐ. విజయ్ భాస్కర్ మరియు సిబ్బంది వున్నారు.

## చలో ఎస్‌పిడి హైదరాబాద్‌కు కదలండి



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ దగ్గర చలో ఎస్ పి డి కరపత్రాలు ఆవిష్కరిస్తూ ,వర్కర్లతో మాట్లాడుతూ కేజీబీవీ లలో పనిచేస్తున్న వర్కర్లను, టీచింగ్ ,నాన్ టీచింగ్ స్టాఫ్ మొత్తాన్ని పర్మనెంట్ చేయాలని, వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ చట్టాలు అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లందరూ కదిలి రావాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. సెప్టెంబర్ 22న చలో ఎస్ పి డి హైదరాబాద్ కు కదలండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, కేజీబీవీ యూనియన్ జిల్లా నాయకులు కల్పన ,శారద ,లక్ష్మి, భౌరమ్మ , నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీకుంట ఎస్సైగా ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి




**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల నూతన ఎస్సైగా గురువారం ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈయన వికారాబాద్ జిల్లా ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ సీ.సీ కుంట ఎస్సైగా బదిలీ పై రావడం జరిగింది. సీసీ కుంట ఎస్సైగా ప్రస్తుతము విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రామ్ లాల్ నాయక్ మహబూబ్ నగర్ విఆర్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎవరైనాచట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 22 నుండి అంగరంగ వైభవంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డిని హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె రవి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, వేణు, వీరేష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

### బీసీ నాయకులపై గద్వాల ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు సరికాదు
### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ను అనుచిత వ్యాఖ్యలతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దుర్భాషలాడటం తగదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ,వేదిక మీద గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉండటం వేదిక కింద గ్రంథాలయ చైర్మన్‌గా ఉండటం తాను అవమానానికి గురయ్యానని భావించి కలెక్టర్ దగ్గర శ్రీనివాసులు మాట్లాడుతుండగా పక్కనేఉన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జోక్యం చేసుకొని మీ నియోజకవర్గ నాయకుల పెత్తనం ఎక్కువగా ఉంది మీరు ఇలాగే ఉండాలని చూస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉంటాయని భయపెట్టే విధంగా మాటలు మాట్లాడడం బట్టి చూస్తే బీసీ నాయకులను అణగదొక్కే విధంగా పక్కన కూర్చోబెట్టుకోవడానికి కూడా ఇబ్బందిగా భావిస్తున్నట్లు ఉండటం బీసీ సమాజం మొత్తం గమనిస్తుందని అన్నారు. బీసీల నియోజకవర్గమైన గద్వాలలో ఆఓట్లతో గెలిచిన మీరు బీసీలపట్ల అనుచిత వ్యాఖ్యలతో అహంకారంతో ముందుకు వెళ్తే బీసీలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్ని పార్టీలలో ఉన్న బీసీలు ఈరోజు రాజకీయ చైతన్యంతో ముందుకు వెళ్తున్నారు కాబట్టి భవిష్యత్తులో బీసీ ల పట్ల మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని శ్రీనివాస్ సాగర్ అన్నారు.

### డాక్టరేట్ అందుకున్న వాగ్దేవి కళాశాల అధ్యాపకుడు శ్రీధర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాలుగవ స్నాతకోత్సవంలో గవర్నర్ విష్ణుదేవ వర్మ చేతులమీదుగా రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్న జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల అధ్యాపకుడు శ్రీధర్ ను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి గురువారం ప్రత్యేకంగా అభినందించారు .ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,పరిశోధనలు కొత్త ఆవిష్కరణలో కృషిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని అధ్యాపకులు షాకీర్ ,యాకూబ్ ,గోవిందరాజులు పాల్గొన్నారు.

## మనగ్రోమోర్ లైసెన్స్ నెల రోజులు సస్పెండ్

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మనగ్రోమోర్ సెంటర్ లైసెన్సును సస్పెండ్ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రోమోర్ సెంటర్ కు మంగళవారం 460బస్తాల యూరియా వచ్చిందని,కోరమండల్ లో విధులు నిర్వహిస్తున్న మధు శేఖర్ అనే వ్యక్తి 460మంది రైతులకు టోకెన్లు జారీ చేశాడు,కానీ టోకెన్లు ఉన్న రైతులకు కాకుండా వేరే వ్యక్తులకు యూరియా బస్తాలను అందించి,రైతులను తప్పుతోవ పట్టించినందుకు సమగ్ర విచారణ జరిపి మనగ్రోమోర్ సెంటర్ లైసెన్స్ నెల రోజులపాటు సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.యూరియా పంపిణీలో ఏఎరువుల దుకాణ యాజమాన్యమైన అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ ఆయన హెచ్చరించారు.

## హిందీ భాష జాతీయ సమైక్యతకు దోహద పడుతుంది :
## టీచర్ షాకీర్ పాషా



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఉపన్యాసం, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పలు పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధానోపాధ్యాయులు రాము మాట్లాడుతూ హిందీ మన దేశ భాష. హిందీ నేర్చుకోవడం ద్వారా జాతీయ సమైక్యత బలపడుతుంది. హిందీ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు దక్కుతాయి కాబట్టి విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే హిందీని చక్కగా నేర్చుకోవాలి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టత సాధించిన షాకీర్ పాషాని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, సామాజిక సేవా కార్యకర్త తిరుపతయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు, మాజీ వార్డు మెంబర్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు ఉమాదేవి, గంగాధర్, మొగులయ్య, ఉదయభాస్కర్, లక్ష్మయ్య, నాగేశ్వర్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మండల మండల పరిధిలోని కందూరులో గురువారం తుంగ కొండమ్మ మృతి చెందడంతో జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిరూ. 5000 లు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు ఉన్నారు.

## 22 నుండి డిఎడ్ పరీక్షలు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న డిఎడ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు **ee** నెల 22 నుండి 27 వరకు రెండవ సంవత్సరము పరీక్షలు నిర్వహిస్తారని డీఈఓ ప్రవీణ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లను bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో 108 సిబ్బందికి సమాచారం అందిన వెంబడే సంఘటన స్థలానికి చేరుకొని బాధితునికి మెరుగైన వైద్య సేవలు అందించి సమీపంలోని ఆసుపత్రులకు తీసుకువెళ్లాలని అన్నారు. అంబులెన్స్ లోని వివిధ పరికరాలను వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నాడు, మందులను, రికార్డులను పరిశీలించారు. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ, పైలట్ అక్బర్ పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఆది కర్మయోగి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నేటినుంచి మండలపరిధిలోని గిరిజన గ్రామాలైన రాంసింగ్ తాండ, ఊరంచతండా, కాకర్జాల్ తండాలలో సమర్థవంతమైన పాలన అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు,స్థానిక సంస్థలు, ప్రభుత్వ అధికారులు,గిరిజనులకు ప్రభుత్వ పథకాలు,పాలన పట్ల అవగాహన కల్పించడంతో పాటు సామర్థ్య పెంపు శిక్షణ అందిస్తారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో జరిగిన”ఆది కర్మయోగి అభియాన్ వర్క్ షాప్”కు మండల సంబంధిత అధికారులు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంఈఓ నాగ్యా నాయక్, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్నం నరేందర్ రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** ఇటీవల మరణించిన మాజీ ఎంపిటిసి సభ్యుడు ఎదుల శంకరయ్య కుటుంబ సభ్యులను కొడంగల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు.గురువారం కోస్గి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామా మాజీ ఎంపీటీసీ శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడం తో ఆయన కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం అందించారు.శంకరయ్య మృతికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. బాధితకుటుంబాలకు అండగా ఉంటామనినఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ భవనాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న హెూటల్ భవనాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి అతి తొందరలో మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెస్తామని మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శాలంబిన్ ఉమర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బ్యాచ్-2లోని 110 మంది అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు "పోషణ్ బి పడాయి బి" పై శిక్షణ కార్యక్రమం జరిగింది. సెప్టెంబర్ 16 నుండి 18 వరకు జరిగిన ఈ శిక్షణ సిడిపిఓ జయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రాజేశ్వరి, గీత, చంద్రకళతో పాటు బ్లాక్ కోఆర్డినేటర్ నరసింహ మాస్టర్ ట్రైనర్లుగా పనిచేశారు. మొదటి రోజు పడాయి (విద్య) అంశంపై, రెండవ రోజు పోషణ (పోషకాహారం) పై, మూడవ రోజు దివ్యాంగ పిల్లల సంరక్షణపై శిక్షణ ఇవ్వబడింది. పోషణ మాసం లో భాగంగా ఊట్కూర్ మండలంలోని అంగన్వాడీ టీచర్లు పోషకాహారం పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా దగ్గర మానవహారం, పోషకాహారం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ అన్ని కార్యక్రమాలు నారాయణపేట ప్రాజెక్టు అధికారి జయ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయ్యాయి.

## ఊట్కూర్‌లో పాఠశాల ఆటస్థలం అక్రమ కబ్జా - విచారణకు దిగిన అధికారులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రం గ్రామకంఠంలో పాఠశాల ఆటస్థలం స్థిరాస్తి వ్యాపారులు కబ్జా చేశారని గ్రామ పెద్దలు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం గురువారం డిపిఓ సుధాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావుతో కలిసి కబ్జాకు గురైన ఆట స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ జిల్లా వైస్ చైర్మన్ గరిడీ నింగి రెడ్డి, అలాగే పలువురు గ్రామ పెద్దలు, విద్యార్థి సంఘ నాయకులు హాజరై ఆటస్థలం కబ్జా వివరాలను అధికారులకు వివరించారు. ఆటస్థలం అక్రమ కబ్జా విషయంలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని డిపిఓ సుధాకర్ రెడ్డి గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు.

# గుంతల మయం-గుండెల్లో భయం


### - రాజోలి నుండి శాంతినగర్ కు వెళ్లే ప్రధాన రహదారిదుస్థితి
### - తూ తూ మంత్రంగా రోడ్డు మరమ్మత్తు పనులు



**రాజోలి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రం నుండి శాంతినగర్ కు వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. పనులు ప్రారంభించి ఏడాది దాటినా పనులన్నీ ఎక్కడిక్కక్కడే ఆగిపోవడంతో వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాంతినగర్ అంతర్ రాష్ట్ర రహదారి కావడంతో ప్రతిరోజు కొన్ని వేల వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అడుగడుగుకో గుంత అధ్వానంగా మారిన రహదారులపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. రాజోళి నుంచి శాంతినగర్ వెళ్లే ప్రధాన రహదారి మోకాలోతు గుంతలు పడింది. ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వాహనదారులు ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ప్రతిరోజు రాజోళి నుంచి శాంతినగర్ కి వందలాది మంది ప్రయాణికులు వెళ్తూ ఉంటారు. రోడ్డుపై గుంతలు తప్పించబోయి చాలామంది ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొంతమంది ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. రాజోళి నుంచి శాంతినగర్ మధ్య దూరం 5 కిలోమీటర్లు అయిన ప్రయాణం పూర్తి కావాలంటే 40 నిమిషాలు సమయం పడుతుందంటే రోడ్డు ఏ దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా అధికారులలో చలనం లేదు. మీ చావు మీరు చావండి అనట్టు వ్యవహారిస్తున్నారు. రోడ్డు మరమ్మతు పనులను పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ రోడ్డుపై ప్రయాణించే ఆటోలు బస్సులు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి బోల్తాపడే అవకాశం ఉన్నందున రోడ్డు మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు వాపోతున్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్





**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** వర్షాకాలంలో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందని, కావున రైతులు అప్రమత్తంగా పట్టపుల దగ్గరికి వెళ్లి క్రమంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ వ్యవసాయ పంట పొలాలలో విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రైతులు తమ వ్యవసాయ పొలాలో పంటలను పండించుకునేందుకు విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేసుకుంటారు. వర్షాకాలం అయినందుకు తడిగా ఉండడం గమనించక రైతులు విద్యుత్ షాక్‌తో ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 11 మంది రైతులు మరణించారు. కుటుంబయజమానిమృత్యువాతపడడంతో కుటుంబాలు రోడ్డున పడి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కావున జిల్లాలో వ్యవసాయ రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాల్లో విధిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యుత్ ప్రమాద మరణాల నుంచి రైతులను కాపాడాలని ఎస్పీ తెలిపారు.ఈ దృశ్య సమీక్ష సమావేశంలో స్పెషల్ బ్రాంచి సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతి ఒక్క గ్రామంలో ముట్టడి విజయవంతం చేయండి

### - టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్చార్జి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి, ఎంఎస్ఎఫ్, అనుబంధం సంఘాల నాయకులకు విజ్ఞప్తి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో సమావేశం కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు 6000/- వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు, బీడీ, గీత, చేనేత కార్మికులకు 4000/- పెన్షన్ పెంచాలి అన్ని కొత్త పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హలో వికలాంగ్ చేయూత పింఛన్దారులు ఛలో గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ముట్టడిలో ప్రతి ఒక్క గ్రామంలో విజయవంతం చేయండి మనం చేస్తున్న పోరాట మనందరినీ గర్వపడేలా చేస్తుంది. ప్రతి ఒక్కగ్రామంలో 100కి100% గ్రామ పంచాయతీ కార్యాలయాల దిగ్బంధనం విజయవంతం అయ్యేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయండి. దీనిపై ఎవరూ నిర్లక్ష్యం చెయ్యరాదు. ప్రతి గ్రామంలో 19వ తేదీన సాయంత్రం డప్పు చాటింపు చేయించండి.పింఛన్లు తీసుకునే ప్రతి ఒక్కరినీ విషయం చెప్పి మండల మరియు సీనియర్ నాయకులు గ్రామాలను ఇన్చార్జిలుగా తీసుకొని గ్రామ కార్యాలయాలు ముట్టడిని విజయవంతం చేయగలరు. ఈ నెల 20 వ తేదీ (శనివారం) రోజున ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్నా కార్యక్రమాని విజయవంతం చేయండి. అనంతరం గ్రామ సెక్రటరీ కి వినతిపత్రం ఇవ్వండి.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామం లో మహాధర్నా లను విజయవంతం చేసే విధంగా అందరూ కృషి చేయాలిసిందిగా విజ్ఞప్తి చేస్తున్నం. అన్నారు ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, అలివేల విహెచ్‌పిఎస్ నాయకురాలు, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మచ్చ తిరుపతి మాదిగ,మద్దిలేటి మాదిగ, వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయం ముందు కుక్కల గుంపు - అయినా మారని అధికారులు తీరు

### - ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అధికారులే ప్రజాప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు




**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ప్రాంతంలో కుక్కల గుంపు స్వైర విహారం చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయి అని బిజెపి నాయకులు మున్సిపాలిటీ అధికారులను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ప్రజలు, సిబ్బంది మరియు సమీపంలో ప్రయాణించే విద్యార్థులు, మహిళలు భయంతో ప్రయాణించాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులను, పాదచారులను వెంబడించే ఘటనలు తరచూ జరుగుతున్నాయి. కుక్కల వల్ల కాట్లు, గాయాలు మాత్రమే కాకుండా రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వ్యాపించే ప్రమాదం ఉంది. ఇటీవలే పిల్లలు, వృద్ధులు భయంతో పడిపోవడం, బైక్ మీద వెళ్తున్న యువకులను కుక్కలు వెంబడించడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రజల భద్రత కోసం మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. వీధి కుక్కలను నియంత్రణలోకి తెచ్చి, అవసరమైన స్థలాల్లో వాటికి వేరే ఆశ్రయం కల్పించాలి. ప్రజలు నిత్యం మున్సిపాలిటీ కార్యాలయం చుట్టుపక్కల తిరగాల్సి ఉండటం వల్ల ఈ సమస్య అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతను నిర్లక్ష్యం చేయరాదు. మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బిజెపి నాయకుల స్వచ్ఛభరత్

**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలంలోని బెక్కెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయట బీజేపి రాష్ట్ర నాయకులు బి. ధారసింగ్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య తెలిపారు. బీజేపి రాష్ట్ర నాయకులు బి. ధారసింగ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ మొదటిసారి ప్రధాని అయిన తర్వాత 2014లో తీసుకురావడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్ అనేది ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఒక మహెూన్నత సేవా కార్యక్రమమని ఆయన కొనియాడారు. దీంట్లో తప్పకుండా ప్రతి పౌరుడు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జెగ్గారి శ్రీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, కావలి గోపాల్ నాయుడు, డి ఎన్ రాము, హరికాంత్, సాయి, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, డి వెంకటయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కో కో, కబడి, వాలీబాల్ పోటీలకు వెల్టూరు విద్యార్థుల ఎంపిక. బాణం విష్ణు, ప్రధానోపాధ్యాయులు




పెద్దమందడి, మేజర్ న్యూస్: మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలలో వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు బాణం విష్ణు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండల స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో 25 మంది పోటీలలో పాల్గొనగా వెల్టూర్ జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కో కో, కబడ్డీ, వాలీబాల్ క్రీడకు సంబంధించి జరిగిన పోటీలలో జిల్లా స్థాయికి ఆరుగురు ఎంపికైనట్లు తెలిపారు. రాబోయే కాలంలో వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యేవిధంగా కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ గేమ్స్ జరగడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయుడు రవికుమార్ ను అభినందించారు. ఎంపికైన ఆరుగురు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేసి క్రీడా స్ఫూర్తిని చాటామని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి విద్యార్థులకు చట్టాలను తెలియజేయాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్ల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉపాధ్యాయులకు ప్రజ్వల సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, పోష్ యాక్ట్ మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్, ప్రజ్వల ఇంచార్జ్ కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్ శ్రీలత, ఏ.ఎం.ఓ మహానంది మరియు పారా లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని నేడు



బిచ్చుపల్లి పుణ్యక్షేత్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి శక్తి కేంద్రంలో ప్రతి పోలింగ్ బూతులలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి గ్రామాల పరిశుభ్రత చెత్త చేదారం మురుగు నీరు బహిరంగ మలమూత్ర విసర్జనలు ఎక్కడపడితే అక్కడ ఉపయోగిస్తే హానికర రోగాలు దరి చేరుతాయి. స్వచ్ఛభారత్ కింద నరేంద్ర మోడీ చొరవతో ప్రతి గ్రామానికి మరుగుదొడ్ల కేటాయించడం జరిగింది. వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించాలి. ఇంకుడు గుంతల కోసం కేంద్ర ప్రభుత్వం 4200 కేటాస్తున్నారు. ప్రతి గ్రామం పారిశుద్ధ%శీ% లక్ష్యంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి ముందుకు వెళ్లాలని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రాముడు మండల బీజేవైఎం మండల అధ్యక్షులు బిసన్న మండల కార్యదర్శి నర్సింలు పోలింగ్ బూత్ అధ్యక్షుడు మోహన్ గౌడ్ తిలక్ రెడ్డి. పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం పదవ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేద్దాం జిల్లా అధ్యక్షుడు వెంకటన్న

**ధరూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంకటన్న నేడు జరగనున్న దళిత జర్నలిస్టుల ఫోరం పదవ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు డి వెంకటన్న ఒక ప్రకటన తెలిపారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగే పదవ రాష్ట్ర మహాసభలను విలేకరులందరూ హాజరై విజయవంతం



చేయాలని ఆయన ఒక ప్రకటనలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత జనరలిస్టులకు ప్రత్యేక గుర్తింపు చేస్తూ ప్రతి జిల్లాలో అక్రిడేషన్ కమిటీలో దళితులకు చోటు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా దళితులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సేవపక్షం కార్యక్రమంలో భాగంగా దూద్ దవఖానలో స్వచ్ఛభారత్

**గద్వాల్ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 15 రోజులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం జోగులాంభ గద్వాల జిల్లా ఓబీసీమోర్చఅధ్యక్షుడు దేవదాసు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్నటువంటి దూద్ దవఖానలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి







అయిన తర్వాత స్వచ్ఛ భారత్ మీద ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని దేశంలో ఆడపిల్లలకు ఆడవారి కోసం మరుగుదొడ్లు ,టాయిలెట్లు కట్టించడం జరిగింది. అదేవిధంగా దానితోపాటు మన యొక్క గ్రామపంచాయతీ గాని మున్సిపాలిటీ గాని అదేవిధంగా గ్రేటర్ మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛంగా ఉండడానికి ప్రధానంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కావున భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నాయకత్వంలో దేశంలో ప్రదేశాలు స్వచ్ఛంగా ఉంటే దేశం స్వచ్ఛంగా ఉంటుంది శరవేగంగా ముందుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల %మీూ% అభ్యర్థి బల్గేర శివారెడ్డి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యయులు అనిల్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,ఓబిసి ప్రధాన కార్యదర్శి నరసింహ,బండల పాండు , రమాదేవి సమతా గౌడ్,నర్సింహ అయ్యాశెట్టి,మోహన్,పాండు, ఓంకార్, తిమ్మన్న ,శంకర్ ,రమేష్,వాసు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత ఎస్సై నందికర్

**మల్దకల్ మెజర్ న్యూస్:** పోయిన సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్న ఎస్సై నందికర్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ల్లో బాధితులకు అప్పగించారు. ఎస్సై నందికర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చిన్న తండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్, శేషం పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన చిన్న తిమ్మయ్య సెల్ ఫోన్లు పోయిందని సెప్టెంబర్ 5న మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుల పేరు, చిరునామా, గుర్తింపు పత్రం, ఓటిపి కోసం ఫోన్ నెంబర్ ను ఫిర్యాదులో పొందుపరచాలని సూచించారు. ఆయా వివరాలతో పోర్టల్ లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఐ ఎం ఈ ఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి) నంబర్ సహాయంతో సహాయంతో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్సై నందికర్ తెలిపారు.

## అలంపూర్ నియోజకవర్గం మండలాల్లో సేవా పక్షంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం

**అలంపూర్ మేజర్ న్యూస్ :** గురువారం నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ సేవా పక్షం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్



నియోజకవర్గం లోని మండల కేంద్రాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వడ్డేపల్లి మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ మరియు సేవా పక్షం ఇన్చార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం సేవా పక్షంలో భాగంగా స్వేచ్ఛ భారత్ కార్యక్రమం ప్రభుత్వ స్కూలు, కళాశాలలో గాని ప్రభుత్వ ఆసుపత్రిలో కానీ ప్రభుత్వ కార్యాలయాలలో కానీ పరిసరాలను శుభ్రం చేస్తూ ఆరోగ్యానికి ఇబ్బంది లేకుండా మురికి కాలువలను శుభ్రం చేయాలని తద్వారా స్వచ్ఛ భారత్ లక్ష్యాలను అందించాలని పరిశుభ్రత భారత్ కు తోడ్పాటు అందించాలని భాజపా పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. భారతదేశాన్ని కాలుష్యం లేనటువంటి స్వేచ్ఛ భారత్గా రూపుమాపడానికి నరేంద్ర మోడీ అహర్నిశలు కష్టపడుతున్నారని అతని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ప్రజలందరూ తమ వంతు సహాయంగా స్వచ్ఛ భారత్లో పాల్గొనాలని కోరడం జరిగింది.

## స్వచ్ఛతతో ఆరోగ్యమైన సమాజం - సేవ పక్షంలో భారతీయ జనతా పార్టీ ముందడుగు

**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ పరిధిలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన "స్వచ్ఛభారత్" కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రజల సేవను లక్ష్యంగా తీసుకుని, దేశ



ప్రజల ఆరోగ్యానికి, శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ పరిధిలో సేవ పక్షం కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహిస్తూ, స్వచ్ఛ భారత్ నినాదంతో జడ్.పి.హెచ్ బాయ్స్ స్కూల్ పరిసరలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. భారతీయ జనతా పార్టీ శుభ్రతతో సేవ, సేవతో సమాజ అభివృద్ధి శుభ్రంగా ఉండడం మన ప్రతి ఒక్కరి బాధ్యత. శుభ్రత అలవాటు చేస్తే వ్యాధులు దూరమవుతాయి. పిల్లలు శుభ్రతలో ముందుండాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, భారతీయ జనతా పార్టీ అందరినీ ప్రోత్సహిస్తోంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయితే మన పట్టణాన్ని, మన స్కూల్ను ఆదర్శంగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, ఖుషి, నవీన్, చంటి, ఏ.స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూగర్ నిర్మాణం వద్దు

### - అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ కమిటీ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూ ఘర్ వద్దు అని అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ కమిటీ ప్రతినిధులు అధికారులకు విన్నవించారు. గురువారం అంబేద్కర్ కళాభవనం లో ఉర్దూగర్ నిర్మాణం పట్ల విచారణ చేసేందుకు వచ్చిన (అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ) శివేంద్ర ప్రతాప్,అర్బన్ ఎమ్మార్వో ఘన్సిరామ్ ,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జెడ్పి సి ఈ ఓ, ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి ఈ డి వెంకట్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డిడి శంకరాచారి, సోషల్ వెల్ఫేర్ డిడి సునీత, సుదర్శన్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూ సుదర్శన్ అధికారులతో చర్చించారు.

### ఆటో బోల్తా - చికిత్స పొందుతూ యువతి మృతి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన యువతి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ కథనం ప్రకారం దామరగిద్ద మండల సజనాపూర్ గ్రామానికి చెందిన బోయిని హన్మంతు కుమార్తె భార్గవి అలియాస్ పవిత్ర (21), మల్లేపల్లి గ్రామానికి చెందిన లింగప్పను నాలుగు నెలల క్రితం వివాహం చేసుకుంది. ఈనెల 9న భార్యాభర్తలు ఆటోలో శుభకార్యానికి వెళ్తుండగా కొల్లూరు%-%మల్లేపల్లి మార్గమధ్యలో ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, భార్గవి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి ఆమె మృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి హన్మంతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## ఎల్ఐసి జీవిత బీమా అందజేత



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన ఎండి మహిమూద్ నాలుగు నెలల క్రితం వడదెబ్బకు గురై చనిపోవడం జరిగింది. కొన్నూరు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ రవీందర్ యాదవ్ తో జీవిత బీమా చేశారు. అనారోగ్యంతో మరణించిన మహ్మద్ కుటుంబానికి నామిని అయినా కుమారుడు మహ్మద్ సమీర్ కు వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తిచేతుల మీదుగా సమీర్ కు 4,31,000 జీవిత బీమాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీయం మహేష్, క్లియ పెద్దయ్య గౌడ్, ఎల్ఐసి ఏజెంట్ రవీందర్ యాదవ్ పాల్గొన్నారు.

### భాజపా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సేవా పక్షం- 2025 సంవత్సరంలో భాగంగా తలపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, సేవా పక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాధవరం రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ పక్కన గల మొక్కల పక్కన ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్ర ప్రాంతాలుగా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోకూరు తిరుపతి రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్. ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డె శ్రీరామ్. జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి మహేందర్. సీమ శివ. చెన్నయ్య. వెంకటేష్. కుర్మన్న. ల్యాబ్ నర్సింహా. నిఖిల్. కుసురువి. గానేటి రఘు. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై యుద్ధం గంజాయి సాగు చేసిన నిందితుడు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

### - 9 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్న పోలీసులు




**ధరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండలంలో బోయలగూడెం గ్రామం పత్తి మిరప పంటల్లో 9 గంజాయి మొక్కలను సాగుచేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపడం జరిగిందని గద్వాల్ సి.ఐ శ్రీను తెలిపారు. బుధవారం నాడు నిందితుడు బోయలగూడెం శివారులో తాను కౌలుకు చేసుకున్న పొలంలో మిరప పంట %ు% పత్తి పంటల మధ్యలో ఎవరికి అనుమానం రాకుండా, అక్రమంగా తన స్వలాభం కొరకు గంజాయి సాగు చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు గట్టు ఎస్సై మరియు సిబ్బంది , మరియు, అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్, పంచాయత్ సెక్రెటరీ కలిసి బోయలగూడెం లోని సర్వే నెంబర్ 382/1 లో నేరస్థుడు మిరప పంట, పత్తి పంట లో అక్రమంగా సాగు చేసిన 9 గంజాయి మొక్కలను అందాజా 5-6 ఫీట్ల ఎత్తులో ఉన్న (పచ్చి గంజాయి మొక్కల వేర్లు, ఆకులు, బెరడు అన్నీ కలిపి మూడు కేజీలు) వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని క్రైమ్ నెంబర్: 144 /2025 %బ/ం 8(ఎ) ఠీ/ఖ 20 (ఋ) (ఎ) (అ) శీట% ఎన్డిపిఎస్ యాక్ట్-1985 గా గట్టు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయనైనది. నేరస్థుడు అయిన బస్వాపురం ప్రాణేష్ తండ్రి భీమన్న, వయస్సు: 21 సంవత్సరాలు, కులం: తెలుగు, ఓసీసీ: వ్యవసాయం, ఇంటి నెంబర్ 3-18, తోతినోనిదొడ్డి గ్రామం, అయిజ మండలం ను గద్వాల సి ఐ. శ్రీను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి కోర్టు ఆదేశానుశారం జిల్లా జైలుకు పంపనైనది. గంజాయి సాగును పూర్తిగా అరికట్టడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి. గంజాయి సాగు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. ప్రజలు కూడా మత్తు పదార్థాల నిర్మాణంలో భాగస్వాములు కావాలి. ఎక్కడైనా గంజాయి సాగు లేదా అక్రమ రవాణా లేదా విక్రయం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

## గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అవగాహన కార్యక్రమం




**ఐజ మేజర్ న్యూస్ :** గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కె మధు మాట్లాడుతూ బాల్య వివాహం ఆడపిల్లలకు విద్యపరమైన నష్టం మరియు ఆరోగ్య పరమైన మరియు హక్కులను కోల్పోయే నష్టం కలిగిస్తుంది అని అన్నారు. బాలికలు బాల్య వివాహానికి గురి కాకూడదు మిమ్మల్ని మీరు రక్షించుకుంటూ మీ తోటి వారిని కూడా రక్షించాలని నేటి బాలలే రేపటి పౌరులు అని మంచిగా చదువు కొని ఉన్నతమైన లక్ష్యంతో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని కోరడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ మాన్య మాట్లాడుతూ బాల్య వివాహాలు నేటి సమాజంలో బాలికల పట్ల తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నాయి. కాబట్టి బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా మనమందరం భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది అని అన్నారు. బాల్య వివాహాలే కాదు బాల కార్మికులు, పిల్లల అక్రమ రవాణా పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిర్మూలన లో మనమందరం భాగస్వామ్యం కావాలి అని ముఖ్యంగా మీరందరూ మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ తోటి వారిని కూడా కాపాడాలని మీ దృష్టికి బాల్య వివాహాలు ,బాల కార్మికులు గాని పిల్లల అక్రమ రవాణా, జరుగుతున్నట్లు కనబడితే అట్టి సమాచారాన్ని పోలీసు వారికి 100 నెంబర్ కు లేదా చైల్డ్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేసి సమాచారం ఇచ్చి పిల్లల హక్కులను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్టాఫ్ వి.లత, ధనలక్ష్మి మరియు కళాశాల కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శనీయం: ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి వి వెంకటేష్ ,నారాయణ ప్రభు , శుభ, రేణుక, క్రాంతి కుమార్,ఋషి రాజు, కే ఎ జ్యోతి, విజయ భాస్కర్ రెడ్డి, రిజ్వానా,అరుణ, శ్రీలత,జగదీష్,నల్లన్న, రాజేశ్వరి లను మండల తహసిల్దార్ ఝాన్సీ రాణి మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి మండల విద్యాధికారి సురేష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్, రమేష్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్దకల్ మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి:

### - బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి శేఖర్ నాయుడు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మండలంలోని వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని వారికి పరిసరాల పరిశుభ్రతపై, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసి చైతన్య పరచాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి శేఖర్ నాయుడు గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో దోమలు విపరీతంగా పెరగడం వల్ల, చిన్న, పెద్ద తేడా లేకుండా దోమ కాటుకు గురవుతున్నారు. గ్రామాలలో ఎక్కడ చెత్త ఎక్కడ నిలిచి ఉండడంవల్ల దోమలు విపరీతంగా పెరిగినాయి. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అనారోగ్యానికి గురైన ప్రజలకు సరైన వైద్యాన్ని అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి శేఖర్ నాయుడు మండల వైద్యాధికారులను కోరారు.

# పోరాటమే మార్గం

## - సిఐటియు రాష్ట్ర నాయకులు జీ తిరుపతయ్య

**పాలమూరు మేజర్ న్యూస్:** కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పోరాటమే మార్గమని సీఐటీయూ రాష్ట్ర నాయకులు జీ. తిరుపతయ్య అన్నారు. గురువారం మహబూబ్ నగర్ సిఐటియు జిల్లా కార్యాలయం లో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని,బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ల పేరుతో సమ్మె హక్కు,సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎనిమిది గంటల పని విధానం బదులు 14 గంటలు పనిని అమలు కార్మికుల ను వెట్టి చాకిరి లోకి నెట్టే దుర్మార్గ చర్యలకు పూనుకుంటుందని ఆరోపించారు.బ్యాంకు,ఎల్ఐసి పోస్టల్ ,టెలికం,బొగ్గు ,చమురు ,స్టీలు విమానయానం, రైల్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.బలమైన కార్మిక, ప్రజా పోరాటాల ద్వారా పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని సూచించారు. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లో జరిగిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దీపుల నాయక అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి, రాజేశ్వర్, సీనియర్ నాయకులు కమర్ అలీ, కిల్లీ గోపాల్ ,సత్యన్నా, వేణుగోపాల్, రాజ్కుమార్, చంద్రకాంత్, కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు కలమంద రాందాస్, ఆర్ రామ్ రెడ్డి, మృత్యుంజయ రాజు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టిఎల్ఎం మేళకు అప్పాయిపల్లి టీచర్ అనిల్ ఎన్నిక పట్ల హర్షం



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు సులభతరంగా బోధన చేయడానికి బోధనోపకరణాల మేళలు దోహదపడతాయని ఉద్దేశ్యం తో ప్రభుత్వం నిర్వహించిన జిల్లా స్థాయి టిఎల్ఎం మేళలో ప్రతిభ కనబర్చుతూ అప్పాయి పల్లి పాఠశాలకు అనిల్ రాష్ట్ర స్థాయి టిఎల్ఎం మేళకు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ బషీర్ అహ్మద్, అప్పాయి పల్లి యుపిఎస్ హెచ్ ఎం అరవింద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో బోధించి విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందడానికి టిఎల్ఎం మేళలు ఉపయోగ పడుతాయని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి టిఎల్ఎం మేళలో లింగాల మండలం నుంచి అప్పాయిపల్లి యుపిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అనిల్ ప్రదర్శించిన బోదోనోపకరణం ప్రథమ స్థాయి నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆదర్శనీయమని అన్నారు.

### ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఐజ తహసిల్దార్

### ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎర్ర మట్టి అక్రమ దారి, ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీలు



**ఐజ మేజర్న్యూస్:** ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అయిజ తహశీల్దార్ జ్యోతి హెచ్చరించారు. గురువారం పట్టణ శివారులో ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను నిలిపి అనుమతి పత్రాలపై ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే ఎర్రమట్టి తరలించేందుకు అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ లేఖ ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు మట్టి తరలిస్తున్నారని గుర్తించారు. మట్టిని తరలించేందుకు అధికారిని నియమిస్తామన్నారు. నేరుగా లబ్ధిదారులకు అందించిన అధికారులు ట్రాక్టర్లకు పర్మిషన్ రద్దు చేశారు. ఎర్ర మట్టి తగిలించే ఎవరైనా సరైన ధ్రువపత్రాలు ఉంటేనే మట్టి తరలించాలని లేనిపక్షంలో చట్టరిత్యా చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది కాబట్టి కాంట్రాక్టర్లు, ట్రాక్టర్ల యజమానులు ఇట్టి విషయాన్ని గమనించుకుని నడుచుకోవాలని అన్నారు.

# రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామ శివారులో ఉదయం 11 గంటలకు తుంగభద్ర ఎక్స్ప్రెస్ కింద గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి చనిపోయాడు రైల్వే ట్రాక్మెన్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వవగా సాయంత్రం మృతదేహాన్నిపోలీసులు పంచనామా చేసి తీసుకెళ్లారు.

# ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఇంతా నిర్లక్ష్యమా..?



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు,వారి ఆరోగ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కున్సి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎం. భీమ్ ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ ప్రకటించడంతో ఆరోగ్య సేవలపై గందరగోళం నెలకొందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో ఆరోగ్యశ్రీ రూ.5 నుంచి రూ.10 లక్షల పెంచి పథకాన్ని అమలు చేసిన వివిధ ఆసుపత్రుల్లో 20 నెలలో రూ.1200నుంచి 1400 కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నట్లు నెట్ వర్క్ హాస్పిటల్ వర్గాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేకపోవడం హేయమైన చర్య అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన మెరుగైన వైద్య సేవలు అందించిన ఘనత కేసిఆర్ దన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమంపై సోయి లేదు,కనీసం ప్రజలు వారి ఆరోగ్యం బాగోగులపై పట్టింపు లేకపోలేదని ఆయన విమర్శించారు. ఆరోగ్య సేవలు నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లిన సామాన్య ప్రజలు,రోగులు చేతుల్లో డబ్బులేక ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లించి,ఆరోగ్య శ్రీ సేవలు సంపూర్ణంగా అమలు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్ని బీఆర్ఎస్ యువ నాయకులు డిమాండ్ చేశారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : డిఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణపై పోలీసు అధికారులు దృష్టి పెట్టానని నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు. గురువారం నారాయణపేట, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పీ ఎన్ లింగయ్య గా డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సైదులు, బాలరాజు, విజయ్ కుమార్, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్ళు అక్టోబర్ నుంచి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి.

## - అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్.



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధించి అక్టోబర్ మొదటి వారంలోగా కొనుగోలు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటినుంచే అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, మెప్మా, పాక్స్ తరపున ఏర్పాటు చేయబోయే కేంద్రాలపై నివేదిక ఇవ్వాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి దొడ్డు రకం వరి ధాన్యానికి కొనుగోళ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెంటు, తాగునీరు సహా గన్ని బ్యాగులు, బరువు కొలిచే యంత్రాలు, తేమ శాతం కొలిచే క్యాలిపర్స్, క్లీనర్లు, టార్పాలిన్ కవర్లు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఉండేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. టార్పాలిన్లు, బరువు కొలిచే యంత్రాలు, ఇతర పరికరాలు అదనంగా అవసరం ఉంటే ఇండెంట్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పీపీసీ కేంద్రాల ఇన్చార్జిలకు, ఏఈఓ లకు, కంప్యూటర్ ఆపరేటర్, మిల్లర్లకు, ట్రాన్స్పోర్టర్లకు, హార్వెస్టర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి శిక్షణ ఇవ్వాలన్నారు. సన్న రకం దొడ్డు రకం కలిపి నాలుగు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలిపారు. హార్వెస్టింగ్ మొదలయ్యేనాటికి వరి ధాన్యం కొనుగోలు చేసే విధంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్మోహన్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డీఏవో ఆంజనేయులు గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డి సి ఓ రాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను : బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని నారాయణపేట బిజెపి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు. తననుజిల్లా ప్రధానకార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన పాలమూరు ఎంపి డికె అరుణ, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తన పై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పదవిలో నియమించిందన్నారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బిజెపిని జిల్లాలో పటిష్టం చేస్తానని రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేస్తాన ని అన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బి. శాంతి కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమాల భాగంగా, భారతీయ జనతా పార్టీ జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు బి శాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ నినాదంతో మునిసిపల్ కార్మికుల సేవలను గుర్తించి వారికి సన్మానం నిర్వహించారు. కార్మికులకు శాలువా కప్పి, మిట్టాయి పంచిపెట్టారు. "స్వచ్ఛత లో భాగస్వాములైన కార్మికుల సేవలు అమూల్యమైనవి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు ఆధ్వర్యంలో జీపీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి, మధు, శ్రీనివాస్ గౌడ్, కౌరంపేట్ కిట్టు, నడిమింటి శ్రీనివాస్, రాజు, అవినాష్, సామ్య నాయక్, నవీన్, శివ, రాకీ, చెన్నకేశవులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం : ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలు ఈరోజు తెలకపల్లిలో ప్రారంభమైనాయి ఇవి రెండు రోజులపాటు జరుగుతా యి. మొదటి రోజు అండర్ 17 లో భాగంగా కోకో వాలీబాల్ కబడ్డీ ఆటలు బాలబాలికలకు సపరేట్ గా నిర్వహించడం జరిగినది. మొదటి రోజు 15 పాఠశాలకు సంబంధించి 400 మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం జరిగినది. రెండవ రోజు అండర్ 14 విద్యార్థిని విద్యార్థులకు కోకో కబడ్డీ వాలీబాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించబడును. ఈ క్రీడా పోటీలకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి %జ%. శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి గద్దె ప్రశాంతి జిహెచ్ఎం శోభన్ బాబు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య , సింగిల్ విండో డైరెక్టర్ రాజమహేంద్ర రెడ్డి మాజీ మాజీ సర్పంచ్ సూర్యబాల గౌడ్, టౌన్ అధ్యక్షులువారణాసి శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పై జిల్లా ఎస్పీ, కలెక్టర్ కి ఫిర్యాదు





**గద్వాల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ ముఖ్య అనుచరులను మాత్రమే స్టేజిపై ఆహ్వానించి కూర్చోబెట్టడం... మిగిలిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్పను ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులను కూర్చోబెట్టకపోవడంతో ప్రోటోకాల్ రగడ మొదలైంది. ఈ క్రమంలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దురుసు ప్రవర్తనతో దొడ్డప్ప, శ్రీనివాసులను అసభ్య పదజాలంతో మాట్లాడి అలంపూర్ ప్రజల మనోభావాలను దెబ్బ తీశారని గురువారం అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు తమ కార్యకర్తలతో కలిసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. అలంపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

- మున్సిపల్ స్థలాలను విక్రయించిన స్వాధీనం చేసుకుంటాం
- కల్వకుర్తి మున్సిపాలిటీ స్థలాలను కాపాడుతాం
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అనుమతులు లేని వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. గురువారం పుర కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ షేక్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ పక్కన సర్వేనెంబర్ 746/ఈ/1 లో బిఆర్ఎస్ నేత నాలుగు ఎకరాల్లో అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేశారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు, ఆ వెంచర్‌లో గతంలో మున్సిపల్ అధికారులు ప్లాట్ల రాళ్ళను తొలగించారని, ఇటీవల మళ్లీ ప్లాట్ల రాళ్ళను పాతడంపై అట్టి వెంచర్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు, అదేవిధంగా సదరు నేతనే మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీ కేశవ నగర్ వెంచర్ కు పక్కల ఉన్న సర్వే నెంబర్ 54/ఏ లో గల వెంచర్ లో దాదాపు14 వందల గజాల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని విక్రయించగా గతంలో మున్సిపల్ అధికారులు రాళ్ళను తొలగించారని తెలిపారు, అట్టి మున్సిపల్ స్థలంలో కొందరు ఇటీవల రాళ్లు పాతారని తమ దృష్టికి వచ్చిందని ఆ స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో కొందరు వ్యక్తులు మునిసిపల్ ఖాళీ స్థలాలను వేరే వ్యక్తుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేస్తున్నట్టు సమాచారం వచ్చిందని పేర్కొన్నారు, అటువంటి వ్యక్తుల మీద మునిసిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి రిజిస్ట్రేషన్స్ క్యాన్సిల్ చేయమని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారిని కోరినట్లు తెలిపారు,



సర్వే నెంబర్ 746/ఈ/1లో రాళ్లు పాతిన దృశ్యం



సర్వేనెంబర్ 54/ఏ మున్సిపాలిటీ స్థలంలో రాళ్లు పాతిన దృశ్యం



అదేవిధంగా డిటిసిపి లేఔట్లలో ఫైనల్ అప్రూవల్ తీసుకోకుండానే భవన నిర్మాణ అనుమతుల కొరకు మునిసిపల్ కార్యాలయం ను సంప్రదిస్తున్నారని, ఫైనల్ అప్రూవల్ లేని డిటిసిపి లేఔట్లకు భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వమని కమిషనర్ తెలిపారు, డిటిసిపి లేఅవుట్లకు అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాతనే ఫైనల్ అప్రూవల్ తీసుకోవాలని లేఅవుట్ యజమానులకు సూచించారు, ఫైనల్ లేఅవుట్ అనుమతి తీసుకోకుండా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి లేఅవుట్‌ను రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ మహమ్మద్ షేక్ హెచ్చరించారు

# అర్హులైన ఫోటోగ్రాఫర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రజా ప్రభుత్వం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు అండగా ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతన ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు ఆర్థికంగా నిలదొక్కునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. జ్ఞాపకాలకు తీపి గుర్తుగా ఫోటో నిలుస్తుందని, ఈ వృత్తి లో ఉన్న ఫోటోగ్రాఫర్లకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.ఫోటోగ్రాఫర్ల సొంత భవనానికి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కోరారు.ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహసిల్దార్ ఎల్లన్నకు ఆదేశించారు.ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉంటూ కుటుంబ భరోసా పథకం ఎంతో బాగుందని ఫోటోగ్రాఫర్ల కుటుంబంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి అండగా కుటుంబ భరోసా పథకం నిలుస్తుందని ఇలాంటి పథకం తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు.మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులుగా పీటర్ ,ఉపాధ్యక్షులుగా రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా విద్య సాగర్, కోశాధికారిగా శరత్ కుమార్, కుటుంబ భరోసా ఇన్చార్జ్ ఖాదర్, ఇస్సాకు తోపాటు కార్యవర్గ



సభ్యులకు నియామక పత్రాలను అందించి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గోపి జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి సత్యనారాయణ ,నాయకులు జి.జి పౌలు, ఎస్ వెంకటేష్, మహమూద్, వజీర్ బాబు, జహంగీర్, ఫోటోగ్రాఫర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలకేంద్రంలోని సింగిల్ వీడియో కార్యాల యం ముందు ఆర్అండ్‌బి రోడ్డు పైన రైతులు యూరియా కోసం ధర్నా నిర్వహించారు గత మూడు రోజులుగా యూరియా ఇవ్వడం లేదని రోజు సింగిల్ విండో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు దాదాపు ఒక గంటపాటు ధర్నా నిర్వహించారు ధర్నాకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు గంటపాటు ధర్నా నిర్వహించడంతో వాహనాలు పెద్ద మొత్తంలో నిలిచిపోయాయి దీంతో కార్యాలయం దగ్గరకు తాసిల్దార్ పాండు నాయక్ వచ్చి రైతులకు సరిపడు యూరియా అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాలు విరమించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత,
పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్,
పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
నారాయణపేట్ జిల్లా : మద్దూరు, కొత్తపల్లి
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757